

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

09 నవంబర్ 2025 పేజీలు : 08




# సమస్యల పరిష్కారానికి కృషి

- అందరి సమన్వయంతో మొంథా తుపాను నష్టాల్ని నివారించగలిగాం
- వ్యవసాయం, జలవనరులు, జాతీయరహదారులపై సుదీర్ఘంగా చర్చించాం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్
- ఇక ప్రతి డీడీఆర్సీ సమావేశంలో జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేకంగా చర్చ
- ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యం
- మంత్రి ఆనం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి (డీడీఆర్సీ) సమావేశంలో చర్చించిన అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్




చక్రవర్తి,



తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయం, జలవనరులు, గృహనిర్మాణం, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రోడ్డు ప్రమాదాల నివారణ మొదలైన అంశాలపై మంత్రులు చర్చించారు. ఆయాశాఖల అధికారులు నివేదికలను సభ్యులకు వివరించారు. ఎమ్మెల్యేలు పలు సమస్యల పరిష్కారంపై మంత్రుల దృష్టి తీసుకొచ్చారు.

సమావేశం అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ మీడియాతో మాట్లాడుతూ.. మొంథా తుపానును సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అందరూ సమన్వయంతో పని చేసి నష్టాలను నివారించగలిగామని, ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడి పని చేశారన్నారు. డీడీఆర్సీ సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇరిగేషన్, జాతీయ రహదారులపై చర్చ జరిగిందన్నారు. రాష్ట్రమంతా రబీ మొదలు కాగా, నెల్లూరు జిల్లాలో ఖరీఫ్ ఇప్పుడు మొదలవుతుందని, ఈ సీజన్లను మార్పు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ విషయమై సీఎం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరిగేషన్‌కు సంబంధించి నీటి కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మెట్ట ప్రాంతాల్లో వాణిజ్య పంటల వైపు మొగ్గుచూపేలా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచించారని చెప్పారు. జాతీయ రహదారులపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎన్‌హెచ్ అధికారులతో భద్రతాచర్యలపై చర్చించామని చెప్పారు. ఎమ్మెల్యేలతో చర్చించి జాతీయ రహదారుల కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ఎమ్మెల్యేల సూచనల మేరకు రోడ్డు భద్రతకు -మిగతా 7లో




## దళితుడు గోపాల్ గొంతు కోయడం దుర్మార్గం

### వైసీపీ నేతల ఆగ్రహం

**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :**

వెంకటాచలం మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ గోపాల్‌పై టీడీపీ నాయకుల గూండాలు దాడి చేసిన ఘటన రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. తీవ్ర గాయాలతో చికిత్స పొందిన అనంతరం గోపాల్ ఇంటికి చేరుకున్న సందర్భంగా, ఆయనను పరామర్శించేందుకు వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంకటాచలం చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. గోపాల్‌పై జరిగిన హత్యాయత్నం రాష్ట్రంలో నెలకొన్న నియంతృత్వ పాలనకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దళితులు, గిరిజనులపై -మిగతా 2లో



## టీడీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం

- మంత్రి నారాయణ
- క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం





**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం యాక్టివ్‌గా ఉంటే టిడిపికి తిరిగేలేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడపి కార్యకర్తలు, నాయకులతో మంత్రి నారాయణ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ప్రజలకు నిరం తరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు మరమత్తులు, పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి కాలువలో పూడికతీత పనులకు నిధులు కేటాయించండి
- సాగునీటి రంగంలో కీలక పాత్ర పోషించే లష్కర్లకు జీతాలు చెల్లించండి
- రహదారులు రక్తమోడుతున్నాయి, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి
- సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించండి
- సమీక్షలతో జాప్యం చేయకుండా పేదల ఇళ్ళు, ఇంటి స్థలాల సమస్యకు పరిష్కారం చూపండి
- డెల్టా ప్రాంత వరి కోతల సీజన్ ను దృష్టిలో వుంచుకొని ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి
- గతంలోలా 75 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు బోట్లు, వలలు ఇవ్వండి
- ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హిమాన్షు శుక్లా హామి
- జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

# కోవూరు నియోజకవర్గాన్ని వరద ముప్పు నుంచి కాపాడండి



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** పెన్నా డెల్టా ఆధునీరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. శనివారం నెల్లూరు నగరంలోని జెడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పెన్నానది పరివాహక ప్రాంతమైన కోవూరు నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, 2021 లో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని పెన్నానది పొర్లుకట్టలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆమె మంత్రులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కనిగిరి రిజర్వాయర్ క్రస్ట్ గేట్లు మరమత్తులు చేయడంతో పాటు ప్రస్తుత రబీ సీజన్లో పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి కాలువలో పూడికతీత పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పెన్నా నదికి వచ్చే వరదల సందర్భంగా కోతకు గురయ్యే ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ కట్టి పరిహాక ప్రాంత ప్రజలను వరద ముప్పు నుంచి కాపాడవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు నీళ్లు అందించడంలో సాగునీటి రంగంలో కీలక పాత్ర పోషించే లష్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతుల కోసం నెల్లూరులోని పెన్నా బ్యారేజ్ ద్వారా దిగువకు నీరు విడుదల చేసి తీర ప్రాంత గ్రామాలలో భూగర్భ జలాల పెంపుకు కృషి చేసి వేసవిలో తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో కొడవలూరు మండలం టపాతోపు, చంద్రశేఖరపురం జంక్షన్, గండవరం బ్రిడ్జ్, కోవూరు మండలం రామన్నపాలెం, ఇనుమడుగు శివాలయం తదితర ప్రాంతాలలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాల కేటాయింపులో జరుగుతున్న జాప్యాన్ని నియంత్రించాలని ఆమె మంత్రుల దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం వేసిన లేఅవుట్లలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్న విషయాన్ని ఆమె సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో 10 మందికి ఇళ్ళు అవసరముందని, సమీక్షల పేరుతో జాప్యం చేయకుండా పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాల మంజూరు చేసేలా హౌసింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేర్చడంలో సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయన్నారు 'అన్నదాత సుఖీభవ', 'మత్స్యకార సేవలో' లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యాంక్ లింకేజి, ఆధార్ కార్డులలో పొరపాట్లు తదితర కారణాలతో అర్హులైన లబ్ధిదారులకు అందడంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టాలని ఆమె జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దృష్టికి తెచ్చారు. చిన్న, సన్నకారు రైతుల అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఇస్తున్న యూరియా కార్డులు నాన్ డెల్టా, చెరువు భూముల్లో సాగు చేస్తున్న రైతులకు కూడా అందచేసేలా చర్యలో తీసుకోవాలని అధికారులను కోరారు. పెన్నా డెల్టా పరిధిలో రెండవ పంట ధాన్య సేకరణలో జరిగిన జాప్యం కారణంగా అన్నదాతలు నష్టపోయారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హామి

డెల్టా ప్రాంత వరి కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ముందుగానే ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రులు, కలెక్టర్‌ల దృష్టికి తెచ్చారు. మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న బోట్లు, వలలను ప్రస్తుత 40 శాతం సబ్సిడీ కాకుండా 2014-19 మధ్య కాలంలో అమలులో వున్న 75 శాతం సబ్సిడీ వర్తించేలా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లేవనెత్తిన రైతాంగ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో అధికారులు, బ్యాంకర్లను అప్రమత్తం చేసి భవిషత్తులో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేర్చడంలో ఎటువంటి అవాంతరాలు రాకుండా చూస్తానన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులతో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరసన ర్యాలీలు జయప్రదం చేయండి : కాకాణి గోవర్ధనరెడ్డి






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ.. వైసీపీ ఈనెల 12వ తేదీ నిర్వహిస్తున్న నియోజకవర్గాల వారీగా ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్‌ను మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. శాసనమండలి సభ్యులు మేరీగ మురళీధర్, తూమాటి మాధవరావు, రాష్ట్ర మాజీ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక రకాల నిరసన కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉద్యమ రూపంలో కొనసాగుతుందన్నారు. ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్న చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. చంద్రబాబు ప్రజల సొమ్మును ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెడుతున్నాడన్నారు. చంద్రబాబు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఆపాలని జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను రాష్ట్రానికి రాజ్యాంగ నేత గవర్నర్‌కు అందించి, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకోవాలని కోరుతామన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా వాయిదా పడిన నియోజకవర్గాల వారి ప్రజా ఉద్యమ ర్యాలీలను ఈనెల 12వ తేదీ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్నామన్నారు. చంద్రబాబు ప్రజా వ్యతిరేక పాలన ప్రజల్లో తీసుకొని వెళ్లాలని ఉద్దేశ్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమ ర్యాలీ అన్ని నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, కందుకూరు నియోజకవర్గంతో సహా, అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఉద్యమ ర్యాలీలు జరుగుతాయన్నారు. వైసీపీ ప్రజా ఉద్యమ ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని, చంద్రబాబు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సహకరించాలని కోరుతున్నామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయంపై వెనుకకు తగ్గేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందన్నారు.

## దళితుడు గోపాల్ గొంతు కోయడం దుర్మార్గం



(మొదటి పేజీ తరువాయి)

చిన్న చూపు చూపుతోపాటు అణచివేత రాజకీయాలు నడుపుతోందని ఆమె విమర్శించారు. గోపాల్ లాంటి ఉత్సాహవంతుడైన యువ నాయకుడు ఎదుగుతుంటే సహించలేకే ఇలాంటి హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రశ్నించే దళితుల గొంతులు కోసే పరిస్థితి ఏర్పడింది. గోపాల్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. గోపాల్ కుటుంబానికి అండగా నిలుస్తున్న డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి పార్లమెంట్ సభ్యుడు గురుమూర్తి ఆధ్వర్యంలో ఈ దాడి విషయమై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, గోపాల్‌కు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగుతుం దని స్పష్టం చేశారు. మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గోపాల్‌పై హత్యాయత్నం జరగడం హేయమైన చర్య అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎన్నడూ లేని విధంగా కూటమి నేతలు ద్వేష రాజకీయాలు నడిపిస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా దళితులపై దాడులు చేయిస్తోందన్నారు. పోలీ సులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి అసలు నిందితులను, సూత్ర ధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే పునర్విచారణ చేయిస్తామని, దోషులతో పాటు వారిని తప్పించే ప్రయత్నం చేసినవారు కూడా మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నేతలు గోపాల్ కుటుంబానికి పూర్తి మద్దతు ప్రకటించి, దోషులు శిక్షించబడే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# అభివృద్ధి దిశలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం : మంత్రి ఆనం



**కావలి, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం తర్వాత కావలి నియోజకవర్గంలో ఉన్న కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి అవుతుందని దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి అన్నారు. శనివారం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. ముందుగా వారు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజీఎఫ్, నిధులు ద్వారా దేవస్థానం తూర్పు దిశవ ధ్యానమందిరం నిర్మాణం, నూతన రథశాల నిర్మాణం, దాతల సహకారంతో దేవస్థానం ఉత్తర దిశవ కల్యాణ మండపం, రెండు కోట్లు రూపాయలుతో నిర్మాణం, 80లక్షలతో తూర్పు వైపు రాతి మెట్లు, గోశాల నిర్మాణం, 35 లక్షలతో దేవస్థానం తూర్పు భాగంలో కళ్యాణ కట్ట నిర్మాణం, 50 లక్షల వ్యయంతో తూర్పు వైపున గురుత్మంతుని 30 అడుగుల విగ్రహం నిర్మాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో దేవస్థానంలో జరగాల్సిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయడంతో ఆ పనులు ఇప్పుడు మా ప్రభుత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఎంతో శక్తి గల దేవుడని ఆ వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద సేవ చేసుకునే భాగ్యం కల్పించినందుకు ఆ దేవుడికి వేలాది వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తమను, ఎంపీ వేమిరెడ్డి దంపతులను నిద్ర పోనివ్వకుండా నిధులు తీసుకువచ్చి ఈరోజు ఈ అభివృద్ధి పనులకు తమతో శంకుస్థాపన



చేయించడం తమ భాగ్యమన్నారు. అలాగే ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని, దేవాలయం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దేవాలయ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి చూస్తుంటే అతి త్వరలోనే ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి మరో తిరుమలగా భక్తులు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరు శానిటరి కార్యదర్శులను సస్పెండ్ చేసిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు స్థానిక 45/2 రామ్మూర్తి నగర్ వార్డు సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్వి రాన్మెంటల్ కార్యదర్శి టి.శోభన విధులలో నిర్లక్ష్యం వహించిన విషయమై జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వని కారణంగా విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను శనివారం జారీ చేశారు. పరిపాలనా సాలభ్యం దృష్ట్యా 45/1 జేమ్స్ గార్డెన్ సచివా లయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్య దర్శిని ఇన్చార్జిగా నియమించారు. అదేవిధంగా స్థానిక 27/3 లక్ష్మీ సాయి నగర్ వార్డ్ సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్వి రాన్మెంటల్ కార్య దర్శి ఎన్.ధనుంజయ్ ట్రేడ్ లైసెన్స్ నిధుల ఆర్థిక దుర్వినియోగా నికి పాల్పడిన విషయమై జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వ ని కారణంగా విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.



పరిపాలన సౌలభ్యం దృష్ట్యా 27/2 ఓల్డ్ గిరిజన కాలనీ వార్డు సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శిని ఇన్‌చార్జ్‌గా నియ మించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ నిధుల దుర్వినియోగానికి ఎవరైనా వార్డు సచివాలయ శాని టేషన్ అండ్ ఎన్వి రాన్మెంటల్ కార్యదర్శులు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా బీజేపీ నేత గృహప్రవేశ కార్యక్రమం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ భారతీయజనతాపార్టీ అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి నూతనంగా నిర్మించిన గృహంలోకి శని వారం గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాల మధ్య సాంప్రదాయబద్ధంగా మల్లికార్జునరెడ్డి దంపతులు గృహప్రవేశం చేశారు. భక్తిశ్రద్ధలతో సత్యనారాయణవ్రతం నిర్వ హించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం రాంపల్లిలో మల్లికార్జునరెడ్డి దంపతులు నిర్మించిన నూతనగృహ ప్రవేశ కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించగా బంధుమిత్రులతోపాటు ప్రము ఖులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొని మల్లి కార్జునరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మల్లికార్జునరెడ్డి దంప తులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని శాలువా, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, సీనియర్ బిజెపి నాయకుడు, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, పలువురు బీజేపీ, తెలుగుదేశం నాయకులు, మల్లి కార్జునరెడ్డి బంధుమిత్రులు, అభిమానులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లికార్జునరెడ్డి దంపతులు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో వర్థంతి సందర్భంగా అన్నదానం




**కావలి, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో గుడ్లూరు మండలం చేవూరు వాస్తవ్యులు సమాధి తిరుపతి 11వ వర్థంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కుమారులు 15 వేల రూపాయల విలువైన ఫ్రిజ్, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆదణకేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ.. సమాధి సురేష్ వారి సోదరులు గత సం కూడ ఆదరణ కేంద్రానికి సహాయం చేశారని తన తండ్రి గారి వర్థంతి ఆదరణ కేంద్రంలో అనాథల మధ్య చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గారి కుమారులు సురేష్ వెంకటేశ్వర్లు శ్రీకాంత్ కోడలు పద్మ దయాకర్ తదితరులు పోల్గొన్నారు.

## చలానా గడువు వివరాలు బోర్డులో పెట్టాలి




**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** ఏటీఎస్ సెంటర్ నందు వాహనదారు లకు సంబంధించిన చలానా గడువును 15 రోజుల వరకు ఉండేలా చర్య తీసుకుంటామని చెబుతున్న యాజమాన్యం ఆ హామీని బోర్డులో ఉంచా లని, అది కూడా లిఖిత పూర్వకంగా ఉండాలని జిల్లా ఆటో యూనియన్ డిమాండ్ చేసింది. జిల్లా ఆటో కార్మిక సంఘం చేపట్టిన నిరసన కార్యక్ర మం శనివారం నాటికి ముగిసింది. అవినీతికి అడ్డగా మారిపోయిన ఈ కేంద్రాన్ని తక్షణమే మూసివేయాలని జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి రాజా డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేసి రహదా రులు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకయ్య, సురేష్, విజయ్, ప్రసాద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రాధాన్యత కలిగిన గేయం వందేమాతరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వందేమాతరం గేయం అత్యంత ప్రాధాన్యత కలిగినదని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ రఫీఖాన్‌లు పేర్కొన్నారు. భారతస్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం అని వారు పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుడు బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం రచించి 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా జాతీయజెండాను ఎగురవేసి బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అందరూ వందేమాతరం గేయాన్ని ఆలపించారు. వందేమాతరం ప్రాధాన్యతను గురించి వారు వివరించారు. ఈ గేయాన్ని అలపిస్తుంటే ఎంతో సంతృప్తి లభిస్తుందని, భారతస్వాతంత్ర్య ఉద్యమం జ్ఞప్తికి వస్తుందని, దేశభక్తి పెంపొందుతుందని వేణుగోపాల్‌రెడ్డి, రఫీఖాన్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రహణం వీడని మెయిన్ రోడ్డు

▸ వర్షానికి గుంటలమయం ▸ తూతూమంత్రంగా రిపేర్లు ▸ వర్షకు రంగుపడుద్ది ▸ ఎండకు దుమ్మురేగుద్ది

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు రోడ్డుకు గ్రహణం వీడడం లేదు. ఒకటి కాదు, రెండుకాదు 13 సంవత్సరాలుగా ఈరోడ్డు విస్తరణకు నోచుకోవడం లేదు. అటు, ఇటుగా రోడ్డ విస్తరణ జరిగి డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ వేసి ఉండగా బస్టాండునుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు విస్తరణకు నోచుకొనకుండా అత్యంత అధ్వాన్నంగా ఉంది. 2012లో అప్పటి రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈరోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయించారు. కానీ అటు,ఇటు రోడ్డు పూర్తికాగా ఈమధ్యలో రోడ్డు అంచున ఉన్న కొందరు కోర్టునుండి స్టేపొందడంతో పనులు నిలిచిపోయాయి. అప్పటినుండి ఇరువైపుల గదుల యజమానులకు నష్ట పరిహారం చెల్లించాలంటూ ఆర్‌అండ్‌బి అధికారులు నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతుండగా అప్పటి ప్రజాప్రతినిధులు ఏమాత్రం ఈరోడ్డు విస్తరణ గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. వర్షాలు కురిసినపుడు ఈరోడ్డు మోకాటిలోతు గుంటలు పడడం, జనాలు తీవ్రంగా ఇబ్బంది పడుతుండడం జరుగుతుంది. రెండు, మూడు నెలల క్రితమే ఈరోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించగా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు బాగా దెబ్బతిని పెద్ద గుంటలు పడడంతో జనాలు అవస్థలు పడడంతోపాటు ద్విచక్రవాహనకారులు తీవ్రంగా ఆందోళనకు గురవడం, ఇతర వాహనకారులు తీవ్ర అసౌకర్యానికి గురవడం జరిగింది. దాంతో నాలుగు రోజులక్రితం అధికారులు తాత్కాలికంగా డస్ట్, కంకరను ఆ గుంటలకు పోశారు. కనీసం తడపడంకానీ, రోలింగ్ చేయడం కానీ జరగలేదు. దాంతో ఆ ప్యాచింగ్‌లు వర్షం వస్తే రంగుపడుద్ది.. ఎండలో అందరికళ్ళలో దుమ్ముపడుద్ది.. అన్నచందంగా ఉంటూ ఇబ్బందికరంగా ఉంది. అప్పట్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గానికి అనేక విద్యాసంస్థలు, రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, రోడ్లు, వంతెనలు, భవనాలను సాధించి దాదాపు 2500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. కానీ ఈరోడ్డు మాత్రం ఇరువైపులా భవనాల యజమానులు అంగీకరించకపోగా తగ్గించి 30అడుగులే వేయిద్దామని మంత్రి ఆనం అందరికీ నచ్చచెప్పారు. కానీ కొందరు కోర్టుకెళ్ళి స్టే పొందడంతో ఆనం కూడా అసహనంతో మిన్నకుండి పోయారు. దాంతో 13 సంవత్సరాలుగా ఈరోడ్డు విస్తరణ ఆగిపోగా పట్టించుకున్న నాధుడే లేకపోగా జనాలు మాత్రం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గుంటలు పడిన సమయాల్లో ద్విచక్రవాహనకారులు ప్రమాదాలకు గురవుతుంటారు. ఈరోడ్డుకు తూతూమంత్రపు ప్యాచింగ్‌లేనా అని సర్వత్రా ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఈ మెయిన్‌రోడ్డుపై పయనించే అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. అదీగాక ఈరోడ్డు ఆత్మకూరు పట్టణంలోనే ఉన్నా ఆర్‌అండ్‌బి శాఖకు చెంది ఉంది. దాంతో మున్సిపాలిటీ వారు పట్టించుకునే పరిస్థితి లేదు. అయితే నేడు మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతున్న ఆనం రామనారాయణరెడ్డి దృష్టి సారిస్తే తప్పకుండా ఈ విస్తరణ జరుగుతుందన్న ప్రగాఢ విశ్వాసం సర్వత్రా వ్యక్తమవుతోంది. కాబట్టి మంత్రి ఆనం చొరవతీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# ఏకకాలంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు దిగుమతి

## ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్



**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు అదానీ పోర్ట్స్, సెజ్ లిమిటెడ్ యొక్క అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ మొత్తం 2,23,419 మెట్రిక్ టన్నుల సరుకును ఏకకాలంలో ఐదు నౌకలను నుంచి ఎరువులను సమర్థవంతంగా దిగుమతి చేసుకొని రవాణా చేయడం ద్వారా మైలురాయి కార్యాచరణ ఘనతను సాధించింది. ఈ విషయాన్ని ఏకేపీఎల్ యాజమాన్యం శనివారం తెలిపింది. ఏకేపీఎల్ యొక్క అధునాతన మౌలిక సదుపాయాలను, భారతదేశ వ్యవసాయ సరఫరా గొలుసును బలోపేతం చేయడంలో కృష్ణపట్నం పోర్టు కీలక పాత్రను నిర్వహిస్తుంది. వ్యవసాయ సరుకుల మొత్తం పరిమాణాన్ని వివిధ గోడౌన్లలోకి వేగంగా దించి, రైలు రేక్లు తోపాటు రహదారి రవాణా దేశవ్యాప్తంగా వ్యవసాయ ప్రాంతాలకు పంపారు. ఏకేపీఎల్ యొక్క అత్యాధునిక ఆటోమేటెడ్ ఫెర్టిలైజర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ నౌకలకు శీఘ్ర టర్నరౌండ్ సమయాలను నిర్ధారించి ఎరువులు రైతులకు వెంటనే చేరుకోవడానికి వీలు కల్పించింది. ఓడరేవు యొక్క ఉన్నతమైన రైలు, రహదారి అనుసంధానం ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీని మరింత సులభతరం చేసింది. వ్యవసాయ సమాజాన్ని శక్తివంతం చేయడానికి భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు మద్దతు ఇచ్చింది. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ మాట్లాడుతూ.. ఐదు నౌకలలో రెండు లక్షల టన్నులకు పైగా ఎరువులను విజయవంతంగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. అధునాతన మౌలిక సదుపాయాల సమర్థత, వ్యవసాయ రంగం పట్ల అంకితభావాన్ని ప్రదర్శిస్తుందన్నారు. అదానీ కృష్ణపట్నం నౌకాశ్రయం వద్ద, రైతులకు అవసరమైన వ్యవసాయ ఎరువుల దిగుమతులను సకాలంలో సమర్థవంతంగా రవాణ చేయడంపై మా దృష్టి ఉందన్నారు. వ్యవసాయ సమాజంలో స్థిరమైన వృద్ధిని పెంచుతుందని సీఈఓ అన్నారు. ఈ విజయం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, దేశానికి మద్దతు ఇచ్చే సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి ఏకేపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు. భారతదేశ తూర్పు తీరంలో ఎరువుల దిగుమతులు, రవాణ కీలకమైన కేంద్రంగా ఎకెపిఎల్ తన స్థానాన్ని బలోపేతం చేస్తూనే ఉందన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు.

# మెడికల్‌కాలేజిల ప్రవేటీకరణ విచారకరం : జడ్పీటీసీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వమెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ గావించబూనడం అత్యంత విచారకరమని ఆత్మకూరు మండల జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యురాలు, ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ మహిళా అధ్యక్షురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. ఆమె వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపుతో స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో కోటిసంతకాల కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్మకూరు మండలం అప్పారావు పాళెంలో ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఇంటింటికెళ్ళి సంతకాలద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రసన్నలక్ష్మి సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రవేటుపరం చేస్తే పేదవిద్యార్థులు వైద్యవిద్యను కోల్పోతారని, పేదప్రజలు వైద్యసేవలకు దూరమవుతారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రజాభిప్రాయాన్ని కోటిసంతకాల ద్వారా సేకరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు ప్రసాద్, పంచాయతీ వార్డుమెంబర్ రుక్మిణమ్మ, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి

▸ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** లోక అదాలత్‌పై అవగాహన పెంచుకొని కక్షలు కార్పన్యాలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని లోక అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. నవంబరు 9న న్యాయ సేవా అధికారిక సంస్థ దినోత్సవం సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ.. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు లోక్‌అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో నిరుపేదలకు, ఎస్టి ఎస్సీలకు ఉచిత న్యాయ సహాయం న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు.

# నేడు గంగమ్మకు పాలపొంగళ్ళు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో గంగమ్మకు ఆదివారం యాదవుల ఆధ్వర్యంలో పాల పొంగళ్ళు పెట్టేందుకు గంగమ్మ కమిటీ సభ్యులు నిర్ణయించారు. కార్తీక మాసం సందర్భంగా యాదవులు ప్రతి ఒక్కరు కూడా పాలు పొంగళ్ళు ఇచ్చే విధంగా గ్రామ కమిటీ సాటింపు వేయించడం జరిగిందని తెలిపారు. ఆదివారం గంగమ్మ ఆలయం దగ్గరికి వచ్చేటువంటి భక్తులకు దర్శనార్థం సౌకర్యాలు కల్పిస్తూ అంతే కాకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటూ వచ్చేటువంటి భక్తులను ఉద్దేశించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తులు ప్రతి ఒక్కరు కూడా గంగమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించి జయప్రదం చేయాలని గంగమ్మ యాదవుల కమిటీ సభ్యులు తెలిపారు.

# 13వ డివిజన్‌లో కోటి సంతకాల సేకరణ : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు చింతా రెడ్డి పాలెం 13వ డివిజన్, మెడికవర్ సెంటర్‌లో వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో రచ్చ బండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి హాజరై కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆ ప్రాంతంలోని దుకాణాలకు వెళ్ళి మెడికల్ కళాశాలలపై కూటమి ప్రభుత్వ కుట్రలను వివరించి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యాచరణను తెలియజేసి, ప్రజల నుంచి సంతకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి తమవంతు మద్దతు ఇస్తూ.. సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 13వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో చక్కగా నిర్వహించడం సంతోషకరమన్నారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఊటుకూరు నాగార్జున ముందుండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పార్టీ పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి.. ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన సాగుతుందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందే పరిస్థితి లేకుండా పోయిందని.. అలాగే నాడు-నేడు కింద చివరిగా మిగిలిపోయిన పాఠశాలల అభివృద్ధి పనులను కూడా నిలిపివేశారన్నారు. ఈరోజు ఆరోగ్యశ్రీ బకాయిలు నిలిపివేయడంతో పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఏకంగా 17నూతన మెడికల్ కళాశాలలు తీసుకొస్తే చంద్రబాబు వాటిని ప్రైవేటుపరం చేస్తూ.. తన ఎమ్మెల్యేలు, మంత్రులకు అమ్ముకుంటూ.. పేదవారికి ప్రభుత్వ వైద్యాన్ని దూరం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు ఆడబిడ్డ నిధి ఇస్తానని చెప్పి.. ఈరోజు ఆ ఆడబిడ్డ నిధిని కూడా పీపీపీ మోడల్‌గా చంద్రబాబు నాయుడు మార్చేశారన్నారు. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణకు ప్రజలు 70వేలకు పైగా మెజార్టీ ఇస్తే.. ఈరోజు నియంతృత్వపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరులో నేను చెప్పిందే వేదం నేను చెప్పిందే జరగాలన్న ధోరణిలో మంత్రి నారాయణ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంత్రి నారాయణ చెప్పిన వారికే అడ్మిషన్లు ఇస్తున్నారని



అన్నారు. ఇలాంటి నియంతృత్వ పోకడలతో సాగుతున్న పాలన పట్ల ప్రజలు ఎంతో విసిగిపోయి ఉన్నారని.. ఎంత త్వరగా ఎన్నికలు వస్తే.. మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంతో ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేదంటే ప్రజలే ఆ పార్టీలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ సెక్రెటరీ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు ఉమా మహేష్, మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రవుఫ్, 14, 3, 53వ డివిజన్ ఇన్‌చార్జ్‌లు గిరిరెడ్డి, నారాయణరెడ్డి, వెంగల్ రెడ్డి, వైసీపీ నగర యువజన విభాగం అధ్యక్షులు యస్దాని, వైసీపీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లిపాళెం ఉప్పుటేరు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు కేటాయించండి

- మొంథా తుఫానుకు దెబ్బతిన్న కాలువల మరమత్తులకు ఎఫ్‌డీఆర్ నిధులు మంజూరు చేయండి
- 2021లో నివార్ తుఫాను విధ్వంసం తాలూకు పెండింగ్ పనులను పూర్తి చేయండి
- బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాదీమంజిల్ నిర్మాణానికి నిధులివ్వండి
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌కు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వినతి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఇందుకూరు పేట మండలంలోని సముద్ర తీరప్రాంత గ్రామాలను అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించే గంగపట్నం పల్లిపాళెం బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌కి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మెమొరాండం అందచేశారు. జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు శనివారం నెల్లూరు నగరానికి విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పల్లిపాళెం ఉప్పుటేరు బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.14.60కోట్లు మంజూరు చేయాలని ఆమె అంచనాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. 2021లో నివార్ తుఫాను కారణంగా కోవూరు నియోజకవర్గంలో విధ్వంసం అయిన పొర్లుకట్టలు, సాగునీటి కాలువలో విధ్వంసం తాలూకు పలు పనులు ఇంకా పెండింగ్ లో వున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇటీవల మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న కాలువల మమత్తులకు ఏఫ్డిఆర్ నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాదీమంజిల్ నిర్మాణానికి పూర్తి చేసి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాలలో ముస్లిం శ్మశాన వాటికలు, మసీదులలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## నేషనల్ అర్బన్ కాంక్లేవ్ కార్యక్రమంలో కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ న్యూఢిల్లీలోని యషుభూమిలో శనివారం జరిగిన నేషనల్ అర్బన్ కాంక్లేవ్ 2025 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలక కమిషనర్ అండ్ డైరెక్టర్, ఏపీఎస్ఏసీ మేనేజింగ్ డైరెక్టర్, మెప్మా మేనేజింగ్ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి దేవస్థాన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జ్యోతి నగర్‌లో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి దేవస్థానంలో దేవస్థానంలో స్వామి వారితోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ ఎల్‌పీ కృష్ణారెడ్డి, కార్యదర్శి శివరాంలు మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఆలయంను మరింత అభివృద్ధి చేసి పునర్నిర్మించామన్నారు. ఆలయ అభివృద్ధికి ఎంతోమంది దాతల సహకారం అందించారని ప్రశంసించారు. ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూడిద పురుషోత్తం, కమిటీ నేతలు సుబ్బరాయుడు, రఘురామయ్య, హరిప్రసాద్, మురళి సురేష్, రమేష్, పీవీ రమణ, గౌస్, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ నిర్ణయంపై వైసీపీ పోరాటం కొనసాగుతుంది

### రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత




**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కసుమూరులో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి పూజిత మాట్లాడుతూ.. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం ప్రజల పట్ల విశ్వాసఘాతమన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయంతో పేదలకు వైద్య విద్య, వైద్యసేవలు అందని ద్రాక్షగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని పూజిత స్పష్టం చేశారు. జగనన్నకు అండగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్న ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక మాస వైభవం.. ఉప్పొంగిన భక్తిభావం

- మూడో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవానికి తరలివచ్చిన భక్తులు
- దివ్యమైన దీపాల వెలుగుల్లో మెరిసిన మైదానం
- మంత్రి నారాయణతోపాటు పాల్గొన్న ఎమ్మెల్యేలు ఇంటూరి, కాకర్ల తదితరులు





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానం భక్తి భావంతో అశేష భక్తజనం సమూహంలో నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవం మహెూత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పాల్గొన్నారు. ఆధ్యాత్మిక శోభతో పులకరించిన ప్రాంగణంలో మంత్రి నారాయణ భక్తి భావంతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవ రోజు శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీకమాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహించగా వీపీఆర్ ఫౌండేషన్ వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వీఆర్సీ మైదానానికి చేరుకున్న శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠం పీఠాధిపతులు రామానంద భారతీ స్వామివారు వారికి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, వేమిరెడ్డి కోటారెడ్డికి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. కార్తీక మాస లక్ష దీపోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభంపాటి విజయరామిరెడ్డి తదితరులు పాల్గొని ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. నాగేశ్వరస్వామికి, పండరీనాథ్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## రాష్ట్రస్థాయి నైపుణ్యాల పోటీలకు అర్హత సాధించిన ఆత్మకూరు విద్యార్థినిలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో స్కిల్‌కాంపిటీషన్ (నైపుణ్యాల పోటీలు)లో పోటీలకు అర్హత సాధించారు. వారు జిల్లాస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. శుక్రవారం జిల్లా స్థాయిలో జరిగిన స్కిల్‌కాంపిటేషన్‌లో ఒకేషనల్ గ్రూపుకు చెందిన విద్యార్థినిలు పాల్గొని జిల్లాప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. ఈవిధంగా ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయిని, మండల విద్యాశాఖాధికారిణి-1 సీహెచ్ అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రథమబహుమతి సాధించిన కె.అక్షిత, సీహెచ్ వెన్నెల, డి.అభినయ, ఎస్.గాయత్రిలను, తృతియబహుమతి సాధించిన ఎస్‌కె.మహ్మద్‌షరీఫ్, చైతు, ప్రణీత్‌కుమార్‌లను వారు అభినందించారు. వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఎంఈఓ అనంతలక్ష్మి ఆవిద్యార్థులకు తర్ఫీదు



నిచ్చిన ఉపాధ్యాయులు గొల్లపాటి ఎజ్రా (బ్యూటి అండ్‌ఎల్నెస్), నాగం వెంకటేశ్వర్లు(రిటైల్)లను అభినందించారు. విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమస్థానం పొంది రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి పరమేశ్వర కల్యాణ మహెూత్సవం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలోని శ్రీ వినాయక, శ్రీ కామాక్షితాయి సమేత రామలింగేశ్వర దేవస్థానంలో దేవాదాయ ధర్మాదా శాఖ కార్యనిర్వాహణాధికారి కావేరి. ప్రసాద్‌రెడ్డి, దేవస్థాన ప్రధాన అర్చకులు పీబీఎస్‌వీ ప్రసాద్‌స్వామి ఆధ్వర్యంలో 10వ తేది సాయంత్రం 6 గంటలకు కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల సహాయ సహకారాలతో విశేషమైనటువంటి శ్రీ స్పటిక లింగేశ్వరుడు, నర్మదా బాణ లింగాలకు విశేషమైనటువంటి అభిషేకం, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అదేవిధంగా రాత్రి 8 గంటలకు తీర్థ ప్రసాదాలు పంపిణి కార్యక్రమం జరుగుతుందని ఉభయ దాత కనుపూరు. పెంచలయ్య, తెలిపారు. కార్యక్రమంలో పొదలకూరు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

కార్యకర్తలు యాక్టివ్‌గా ఉంటే..

## టీడీపీకి తిరుగే ఉండదు

- టీడీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం
- మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం
- కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్న మంత్రి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం యాక్టివ్‌గా ఉంటే టిడిపికి తిరిగేలేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు, నాయకులతో మంత్రి నారాయణ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి..

# స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం : ఎంవీఐ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతస్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం అని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుడు బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం రచించి 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు ఆత్మకూరు రవాణా కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా జాతీయజెండాను ఎగురవేసిన ఎంవిఐ రాములు బంకించంద్రచటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. వందేమాతరం ప్రాధాన్యతను గురించి ఎంవిఐ రాములు వివరించారు. ఈ గేయంలో అన్నిరకాల భావాలు, భావజాలాలు ఉన్నాయని, ఈ గేయాన్ని అలపిస్తుంటే ఎంతో సంతృప్తి లబిస్తుందని, భారతస్వాతంత్ర్య ఉద్యమం జ్ఞప్తికి వస్తుందని, దేశభక్తి పెంపొందుతుందని రాములు పేర్కొన్నారు.



అనంతరం విద్యార్థులకు ఆయన చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రవాణా కార్యాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలువురు డ్రైవర్లు. వాహనాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప, శివ, స్వాములకు బిక్ష ఏర్పాటు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరులోని శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం ఉదయం అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మధురా క్యాటరింగ్ వారు 150మందికి బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మధురా క్యాటరింగ్ వారికి అష్టశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, కలిగుండాలని కోరారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల సమగ్రఅభివృద్ధే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మండలపరిషత్ అభివృద్ధి అధికారి రఫీఖాన్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, సంగం, చేజర్ల, కలువాయి, మర్రిపాడు, కలిగిరి, ఉదయగిరి, సీతారామపురం మండలాలలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులకు సుస్థిర స్థానిక అభివృద్ధి లక్ష్యాల అంశంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించగా శుక్రవారం కార్యక్రమం ముగిసింది. ఈసమావేశంలో ఎంపిడివో రఫీఖాన్ మాట్లాడుతూ 2030 నాటికి గ్రామపంచాయతీల్లో పేదరికంలేని జీవనోపాధి, ఆరోగ్య పంచాయతీ, ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీటి సరఫరా, మహిళా సాధికారత, బాలబాలికల స్నేహపూరితం, పర్యావరణ స్నేహపూరితం అనే 9అంశాల లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం రూపొందించి ఆమేరకు రెండు రోజులపాటు శిక్షణా కార్యక్రమం రూపొందించగా అమలు చేస్తున్నామన్నారు. అందరూ లక్ష్యసాధనకు తమవంతుగా కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యుటి ఎంపిడివో భువనేశ్వరిలు పాల్గొనగా జిల్లా శిక్షణావనరుల కేంద్రి ప్రతినిధి మహ్మద్ జిలానీబేగ్, మహిమలూరారు, అనంతసాగరం పంచాయతీ కార్యదర్శులు విజయ్, నరశింహులు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో 9మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో డీఆర్‌సీ మీటింగ్ సందర్భంగా నెల్లూరుకు విచ్చేసిన ఇన్‌చార్జ్ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

# సమస్యల పరిష్కారానికి కృషి




*(మొదటి పేజీ తరువాయి)*

చర్యలు తీసుకొనేలా ఎన్‌హెచ్ అధికారులకు సూచించినట్లు చెప్పారు.

### ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యం : మంత్రి ఆనం

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఇక ప్రతి డీఆర్సీ సమావేశంలో జాతీయ రహదారులపై ప్రత్యేకంగా చర్చించేందుకు అజెండాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరులో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో అమాయకులైన ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఇక నుంచి ప్రతి డీఆర్సీ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఎన్‌హెచ్ అధికారులందరూ రోడ్డు భద్రతకు సంబంధించి, చేపడుతున్న ప్రాజెక్టు వివరాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేకు తెలియజేయాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు.

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలన్నారు. భూసార పరీక్షలు చేసి ఆ భూమి ఏ పంటకు అనుకూలమో గుర్తించి ఆ పంటలు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు.
- రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ.. డ్రోన్ టెక్నాలజీని ఆక్వా రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. ఆక్వా రైతులకు 1.50 పైసలకే విద్యుత్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ 90శాతం మేర పూర్తయ్యిందని, పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం, వేలం హాలు మొదలైన 10 శాతం పనులు పూర్తి చేయాలని కోరారు. మత్స్యకారులకు పెద్ద బోట్లు కొనుగోలు చేసేందుకు సబ్సిడీతో పాటు బ్యాంకర్ల నుంచి రుణాలు మంజూరయ్యేలా అధికారులు దృష్టిపెట్టాలన్నారు.
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గృహ నిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేసి పేదల ఇళ్లను పూర్తి చేయాలన్నా రు. అనేక ఇళ్లు బేస్మెంట్లు కూడా చాలా నాసిరకంగా ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకుని పేదలకు నాణ్యమైన ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మొంథా తుపాను వలన నష్టపోయిన పశు పోషకులకు అందించే పశుదాణాను అన్ని నియోజకవర్గాలతో సమానంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి కూడా కేటాయించాలన్నారు. ఉపాధి హామీ పనుల కేటాయింపుల్లో కూడా నెల్లూరు రూరల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గంలో చాలా మంది రైతులకు సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ నిధులు జమ కాలేదని, ఈ విషయమై అధికారులు పరిష్కరించి రైతుల నగదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్‌లో అనేక అక్రమాలు జరిగాయని, చాలా ఇళ్లు అసంపూర్తిగా మిగిలిపోయాయని, ఈ సమస్యపై ఆలోచన చేసి ఒక కొలిక్కి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రులు, కలెక్టర్‌ను కోరారు. రహదారి ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.



- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మొంథా తుపాను వల్ల కావలి నియోజకవర్గానికి భారీగా నష్టం వాటిల్లిం దని, ఎక్కు వగా వరినారు మళ్లు నీటి మునిగి రైతులు నష్టపోయా రన్నారు. రైతులకు ప్రభుత్వం సబ్సి డీపై విత్తనాలు ఇవ్వాలని కోరారు. చాలా పశువులు కూడా మృతిచెందాయని, పశుపోషకులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.



- కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కందుకూరు తీరప్రాంతంలో 70 బోట్లకు సంబంధించి రెన్యూవల్ లైసెన్సులను మత్స్యకారులకు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మరణించారని, నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ఇరిగేషన్ కాలువలను మరమ్మతులు చేయాలని, మెయింటెనెన్స్ పనులు చేపట్టాలని కోరారు. గృహనిర్మాణంలో అక్రమాలను అరికట్టి, అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం గృహనిర్మాణంలో ముందుకెళితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జడ్పీ ఇన్‌చార్జి సిఇవో శ్రీధర్‌రెడ్డి, వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ కోసం ఈనెల 15 నుంచి సాగునీరు విడుదల : ఇన్‌చార్జ్ మంత్రి ఫరూక్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి ఈనెల 15వ తేదీ నుంచి సాగునీటిని విడుదల చేసేందుకు ఐఏబీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్‌చక్రవర్తి, తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వ్యవసాయ అవసరాలు, తాగునీటి అవసరాలకు కేటాయించాల్సిన నీటి కేటాయింపులపై మంత్రులు చర్చించారు. రైతు సంఘాల నాయకులు, ప్రాజెక్టు కమిటీల సభ్యులు అందరి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతి చల్లనిచూపు చూడడంతో ఈ ఏడాది జిల్లాలోని జలశయాలు, చెరువులు, పంటకాలువల్లో పుష్కలంగా నీరు వుందన్నారు. సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. ఈ మేరకు జిల్లాలో 2025-26 ఖరీప్ సాగుకు సంబంధించి సుమారు 5లక్షల ఎకరాలకు 50టిఎంసీల నీటిని విడుదల చేసేందుకు, కండలేరు జలాశయం నుంచి నెల్లూరు, తిరుపతి జిల్లాలకు తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 2,23,333 ఎకరాలకు 22.333 టిఎంసీల నీటిని మొత్తం సుమారు 7.30లక్షల ఎకరాలకు 73టిఎంసీల నీటి కేటాయింపులు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, సభ్యులందరూ ఆమోదం తెలపాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రతిపాదించారు. ఇందుకు అందరూ ఆమోదం తెలిపారు. ఈ మేరకు నీటి కేటాయింపులకు ఐఏబీ సమావేశం ఆమోదించినట్లు ఇన్‌చార్జ్ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. సోమశిల జలాశయం పరిధిలోని పెన్నార్‌డెల్టా, కనుపూరు కాలువ, కావలి కాలువ, జికెఎన్ కాలువ, దక్షిణ కాలువలకు, కండలేరు జలాశయం పరిధిలోని తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా కెఆర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్, ఎస్ఎస్‌జీ కెనాల్ (నెల్లూరు, తిరుపతి)కు సాగునీటి, తాగునీటి అవసరాల కోసం ఈనెల 15వ తేదీ నుంచి నీటిని విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు. ఏ ఒక్క రైతుకు కూడా ఇబ్బందులు లేకుండా సాగునీటి కేటాయింపులు జరిపినట్లు చెప్పారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కనుపూరు కాలువ కింద ఆయకట్టును కచ్చితంగా లెక్కించి సాగునీటిని విడుదల చేయాలని సూచించారు. సోమశిల ఆఫ్రాన్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. లష్కర్లకు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేయించాలని మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. గండిపాలెం ప్రాజెక్టు మెయింటెనెన్స్ కూడా పట్టించుకోవడం లేదని, దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు జరిగేలా చూడాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. కావలి, కందుకూరు ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఆయా నియోజకవర్గాల్లో పలు ఇరిగేషన్ మెయింటెనెన్స్ పనులు త్వరగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్ఈ జికె సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటా స్వదేశీ.. ప్రతి ఇంటా స్వదేశీ

## నగరంలోని వేదాయపాలెంలో బీజేపీ విస్తృత ప్రచారం





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా వేదాయపాలెం మండల అధ్యక్షులు లింగాల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఇంటింట స్వదేశీ.. ప్రతి ఇంట స్వదేశీ అంటూ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ, వేదాయపాలెం మండల ఇన్‌చార్జ్ యాకసిరి పణిరాజు సారధ్యంలో సీనియర్ నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎంసీ పెంచలయ్య, నాయకత్వంలో మండల సమావేశం నిర్వహించారు. అనంతరం స్వదేశీ ఉత్పత్తుల వినియోగించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచడం జరిగింది. అలాగే స్టిక్కర్లు కూడా ఇంటింట అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పూరండమల్లి మల్లికార్జున, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాదాల వెంకటేశ్వర్లు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గుంజి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సైదాపురం సతీష్, పెంచల బాబు, కృష్ణ, గుంటి కృష్ణ కిషోర్, గొలుసు అజయ్, మెడిమల కిషోర్, లింగాల వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, శివ, రెడ్డి, గయాజు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో శనివారం వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదరుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సైదాపురం మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైసీపీ కార్యకర్తలు, ఉపసర్పంచ్ బుల్లిగర్ల శివకుమార్ యాదవ్, యర్రగర్ల అనిల్ కుమార్ యాదవ్, మురళి యాదవ్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లారపు పెంచలయ్య, గ్రామ ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు. ఈ నిరసనలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడో రోజు వైభవోపేతంగా సత్యనారాయణ స్వామి వ్రతం



- 501 మంది దంపతులచే సత్యనారాయణస్వామి వ్రతం
- మంత్రయుక్తంగా నిర్వహించిన చండీ హెూమం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- అన్నదానంలో భక్తులకు స్వయంగా వడ్డించిన ఎంపీ వేమిరెడ్డి
- పూజల్లో పాల్గొన్న భక్తులు, తీర్థ ప్రసాదాల అందజేత



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు అయినా శనివారం ఉదయం విశేష చండీ హెూమం, 501 మంది దంపతులచే సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం వైభవంగా నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, శ్రీశైల దేవస్థాన ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి దంపతులకు అర్చకులు స్వాగతం పలికారు. యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హెూమం నిర్వహించారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సత్యానారాయణ స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 501మంది దంపతులకు ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా ప్రసాదాలు అందజేశారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య సత్యనారాయణ వ్రతం జరిగింది. అనంతరం భక్తులకు వీఆర్‌సీ మైదానంలో అన్నదానం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.